తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
28 ఆగస్టు 2024
పేజీలు : 08
Follow :

# తెచ్చిన అప్పులు తీర్చలేక
# బతుకు చీకటి

- పెండింగ్ బిల్లులను వెంటనే రిలీజ్ చేసి మా బ్రతుకుల్లో వెలుగు నింపండి...
- బిల్లులు చెల్లించే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళండి...
- ఆర్డీఓ కి భైంసా డివిజన్ వ్యాప్త తాజా మాజీ సర్పంచుల వినతి పత్రం



**భైంసా ఆగస్టు 27 (జనంసాక్షి) :** తెచ్చిన అప్పులు తీర్చలేక చీకటిమయమైన మా బ్రతుకులను,పెండింగ్లో ఉన్న నిధులను విడుదల చేసి మా బ్రతుకుల్లో వెలుగు నింపడంటూ భైంసా డివిజన్ వ్యాప్త తాజామాజీ సర్పంచులు మంగళవారం ఆర్డిఓ కోమల్ రెడ్డికి వినతి పత్రం అందించారు. బైంసా విశ్రాంతి భవనం నుండి స్థానిక ఆర్డిఓ ఆఫీస్ వరకు తాలూకా వ్యాప్త తాజా మాజీ సర్పంచ్లు బిల్లులు చెల్లించాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్ళి, ఆర్డీవో కి వినతి పత్రం అందజేసి పలువురు మాట్లాడారు.బిల్లులు రిలీజ్ చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలనీ,ఈనెల 31వ తారీకు వరకు తమ బిల్లులను చెల్లించాలని లేనియెడల మిగతా 2లో..



# సిర్పూర్‌లో అధ్వానంగా రహదారులు

- కోర్టు లో కేసుల వల్ల కాగజ్ నగర్ - దహేగాం రోడ్డు నిర్మాణానికి బ్రేక్
- కాంట్రాక్టర్కు బిల్లుల చెల్లింపు లేని కారణంగా నిలిచిపోయిన గజ్జిగూడ- ఆరెగూడ బిటి రహదారి
- వర్షాలకు గుంతల మాయమైన చుంచుపల్లి- పెద్ద బండ రహదారి
- ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదు :ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు

**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** వర్షాకాలం వచ్చిందంటే .. ప్రజలకు రహదారుల వల్ల ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా కొత్తగా మంజూరైన రోడ్లకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం, కొన్ని రహదారులు కోర్టు పరిధిలో .. కేసుల్లోకి వెళ్లడంతో నిర్మాణాలు నిలిచిపోతున్నాయి. అలాగే సంవత్సరాల కిందట వేసిన బిటి రహదారులు మరమ్మతులు లేక గుంతల మాయమై ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు.

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారయింది. కాగజ్ నగర్- దహగా%శీ% బిటి రోడ్డుపై భట్ పల్లి - అందవెల్లి గ్రామాల మధ్య 1 కిలోమీటర్ పొ డవనా బీటి రోడ్డు నిర్మాణం చేయక పోవడంతో ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ప్రయాణికులు, విద్యార్థులు, రైతులు, వ్యాపారులు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. బురదలో నడుచుకుంటూ, ప్రమాదాలకు గురవుతున్నారు. గత సంవత్సరం అప్పటి బిజెపి నాయకులు ప్రస్తుత సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు రోడ్డు నిర్మాణం చేపట్టాలని రోడ్డుపై వరి నాట్లు వేశారు. కానీ ఈ మధ్యనే గత నెల విద్యార్థులు రోడ్డు వేయాలని రాస్తారోకో చేశారు. దీంతో యువకులు, రాజకీయ నాయకులు విద్యార్థులకు సంఘీభావం ప్రకటించి రాస్తారోకో పాల్గొన్నారు. దీంతో ఈస్ గాం ఎస్ ఐ విద్యార్థులు చేస్తున్న రాస్తారోకో గురించి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ప్రారంభిస్తామని ఎమ్మెల్యే విద్యార్థులకు మిగతా 2లో..

# ఉద్యానవన పంటలతో అధిక లాభాలు గడించవచ్చు

- ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 27 (జనం సాక్షి) :** రైతులు ఉద్యానవన పంటలను సాగు చేసి అధిక లాభాలు అర్జించాలని ఉద్యానవన అధికారిని జ్యోతి అన్నారు. మంగళవారం చాపల బండ, మందపల్లి గ్రామాల్లో అరటి తోటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఉద్యానవన పంటలు వేసుకున్న రైతులు సకాలంలో ఎరువుల యజమాన్యం చేపట్టాలని, అరటికీ గెల సమృద్ధిగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రైతులు ఉద్యానవన పంటలు,అరటి, బొప్పాయి వేసుకున్నట్లయితే 40 శాతం రాయితీ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అరటి, బొప్పాయి సాగు చేసిన రైతులు ఆధార్ కార్డ్, పట్టాదారు పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ తో పాటు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతులకు ఉద్యానవన పంటలకు 90% రాయితీతో డ్రిప్పు అందుబాటులో ఉందని కావాల్సిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడెల్లి అశోక్ రెడ్డి,ఆరే రాజిరెడ్డి,అంబరగొండ బాబురావు, పొలంపల్లి సాంబ రెడ్డి, తోకల తిరుపతిరెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి,ఎడెల్లి దామోదర్ రెడ్డి, ఆరె కరుణాకర్ రెడ్డి, ఆరె హైమావతి, ఎడెల్లి విజయ తదితరులు పాల్గొన్నారు.



# గవర్నర్‌కు ఎమ్మెల్యే గండ్ర వినతి

**రేగొండ(గణపురం)ఆగష్టు27 (జనం సాక్షి) :** జయశంకర్ జిల్లా భూపాలపల్లి నియోజకవర్గ పరిధి గణపురం మండల కేంద్రంలోని గణపేశ్వరాలయం కోటగుళ్లు దేవాలయాన్ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ సందర్శించారు.విచ్చేసిన గవర్నర్ కి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.అనంతరం కోట గుళ్ళు,పాండవుల గుట్ట,మైలారం గుహలు,బుగులోని వెంకటేశ్వర స్వామి, కొడవటంచ దేవాలయం,భూపాలపల్లి లోని రెడ్ క్రాస్ బిల్డింగ్ నిర్మాణం జరుగుతుండగా వాటిలో అవసరమగు ఎస్ డి పి, పి ఆర్ పి మెషిన్స్ కొరకు,అభివృద్ధి కొరకు గవర్నర్ కి వినతి పత్రాన్ని అందజేశారు.






# సిర్పూర్‌లో అధ్వానంగా రహదారులు

హామీ ఇచ్చారు. నెల రోజులు పూర్తయింది.. కానీ రోడ్డు నిర్మాణం చేయలేదు. అలాగే కాగజ్ నగర్ మండలం లోని గజ్జిగూడ – ఆరెగూడ గ్రామాల మధ్య ఆర్ అండ్ బి రహదారులను కలుపుతూ రు.5 కోట్ల 80 లక్షలతో గత 4 సంవత్సరాల క్రితం బిటి రహదారి నిర్మాణానికి పనులు ప్రారంభించారు. కాంట్రాక్టర్కు ప్రభుత్వం నుంచి బిల్లులు సక్రమంగా చెల్లింపులు కాకపోవడంతో ఈ రహదారి సైతం అసంపూర్తిగా నిలిచిపోయింది. మట్టి రోడ్డు పై కంకర వేసి వదిలేశారు. అలాగే సిర్పూర్ టి మండలంలోని చుంచుపల్లి – చింతకుంట గ్రామాల మధ్య గత కొన్ని సంవత్సరాల క్రితం వేసిన బీటీ రోడ్డు పూర్తిగా చిద్రమై గొంతులో మాయమైంది.



రోడ్డు పూర్తిగా దెబ్బ తినడంతో స్థానికులు, రైతులు గుంతల పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. అలాగే సిర్పూర్( టి) పట్టణంలో గల ప్రధాన రహదారి గుంతల మయమై అధ్వానంగా మారింది. ఈ విధంగా సిర్పూర్ నియోజకవర్గం లోని వివిధ మండలాలను కలిపే చాలా ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు గుంతల మాయమై, వర్షాలకు రోడ్లు కోతకురై , కొట్టుకుపోయి పూర్తిగా అద్వానంగా మారాయని ప్రయాణికులు, అన్ని వర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై రోడ్లు భవనాల శాఖ డి ఈ లక్ష్మి నారాయణ వివరణ కోరగా ప్రభుత్వ నుంచి నిధ్ర కొడతా, కొన్ని రోజులకు సంబంధించి కేసు కోర్టు పరిధిలో ఉండడం వల్ల రహదారులకు నిర్మాణం, మరమ్మతులు చేయడం లేదని వివరణ ఇచ్చారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలే

● **దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు**



**కాసిపేట ఆగస్టు 27(జనం సాక్షి) :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎవరికైనా గంజాయి అమ్మకాలు చేస్తున్నారని తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు అన్నారు. మండలంలోని ధర్మరావుపేట జిల్లా పరిషత్ పాఠశాలలో గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకై విదార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సోనాల వాసికి అవార్డు ప్రకటన

**బోథ్ ఆగస్ట్ 27(జనంసాక్షి) :** బోథ్ మండలం సోనాల గ్రామానికి చెందిన రాజు కుమార్ కు బహుజన సాహిత్య అకాడమీ "స్వామి వివేకానంద జాతీయ అవార్డును 2024" తనకు ప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండెపోటు పై అవగాహన, సైబర్ నేరాలు, పర్యావరణ పరిరక్షణ, పిడుగుపాటు రక్షణ, సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర, పురాతన నాణేల ప్రదర్శనల ద్వారా ఈ అవార్డు అందింది అన్నారు. సెప్టెంబర్ 5 తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో జరిగే దక్షిణ భారత దేశ జాతీయ(ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు,కేరళ,కర్ణాటక, పాండిచ్చేరి) "8" రచయితల సమావేశంలో ఈ అవార్డును అందుకోబోతునట్లు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి యువత భరోసా

**బచ్చన్నపేట ఆగస్టు 27 (జనం సాక్షి):** బచ్చన్నపేట మండలంలోని వి ఎస్ ఆర్ నగర్ గ్రామానికి చెందిన పిట్టల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాలియా చిట్టిబాబు భార్య శాంతమ్మ అకాల మరణం చెందగా. అదే గ్రామానికి చెందిన గొడుగు నరేష్. సందీప్ అన్నదమ్ములు కలిసి మృతురాలు భర్త చిట్టి బాబుకు మనోధైర్యం చెప్పి 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయం చేసి అందరితో కలుపుగోలుగా ఉండే కాలియా చిట్టి బాబుకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు

## మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి మంజూరు

**మహదేవపూర్ ఆగస్టు 27( జనం సాక్షి) :** ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో బాధితురాలకు వైద్య ఖర్చుల కోసం 1.50 వేల ఎల్ ఓ సి చెక్కు మంజూరైంది. మహదేవపూర్ మండలం బొమ్మపూర్ గ్రామానికి చెందిన వేన్నపరెడ్డి మమత హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స చేసుకున్నందుకు న్యూరో చికిత్సకు సంబంధించిన వైద్య ఖర్చుల కోసం 1.50 లక్ష యాభై వేలరూపాయల ఎల్ఓసిని మంజూరు చేసిన తెలంగాణఐటీ శాఖ మంత్రి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో మంజూరైన ముఖ్యమంత్రి



సహాయ నిధి చెక్కును మంత్రి సహాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు.

## బాధిత కుటుంబానికి భూక్య గోపాల్ నాయక్ పరామర్శ



**చెన్నారావుపేట, ఆగస్టు 27 (జనంసాక్షి) :** మండల కేంద్రానికి చెందిన పున్నం రాజు (38 )అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్య గౌడ్ లు మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ, అక్కల్ చెడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశెరు రాజేందర్, మైనారిటీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఖయాజ్, గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్క విజయ్, కోల విజయ్, వీర భద్రయ్య,పర్కాల కొమురయ్య,తేజవత్ శివ,బాధవత్ సురేష్, రాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు, అర్జీలపై విచారణ

**మహదేవపూర్ ఆగస్టు 27 (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం ఎల్ ఆర్ఎస్ 2020 కి సంబంధించి మీ సేవలో దరఖాస్తులు సమర్పించి ఉన్న మండలంలో ఆరు గ్రామాలకు సంబంధించి అంబటిపల్లి గ్రామాల్లో 4 ఎలికేశ్వరం 1 కాలేశ్వరం 221 మహదేవపూర్ 74 మజీద్ పేల్లి 16 మెట్పల్లి 16 మొత్తం 332. అర్జీలను విచారణ చేసి పరిశీలించుటకు సంబంధిత అధికారులను నియమించడం జరిగింది. సంబంధిత విచారణ అధికారులు గ్రామకార్యదర్శి ఆర్ ఐ .ఇరిగేషన్ ఏఈ ఎంపీవో ప్రసాద్ జాయింట్ అధికారులు కలిసి మంగళవారం రోజున సంయుక్తంగా విచారణ చేసి తాసిల్దార్ కు నివేదిక సమర్పిస్తారని అదేవిధంగా అర్జీదారులు మీ సేవలో దరఖాస్తులు చేసుకున్నప్పుడు ఏమైనా డాక్యుమెంట్ మెంట్లు జత చేయకపోయినా తప్పులు ఉన్న సరి చేసుకోగలరని తమ ప్రకటనలో తెలిపారు.





## 10 వేల ఆర్థిక సాయం చేసిన చల్లా సుధీర్ రెడ్డి

**స్టేషన్ ఘన్పూర్ , ఆగస్టు 27 (జనం సాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన బలిజ శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. బలిజ శ్రీను అనారోగ్యంతో చింతిస్తూ చికిత్స చేసుకోవడానికి ఆర్థికంగా ఇబ్బందికరంగా ఉన్నారని గ్రహించి స్టేషన్ ఘన్పూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి మంగళవారం రోజున శ్రీనివాసును పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్ర మంలో బలిజ రాజు, అక్కినపల్లి వెంకన్న, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## తెచ్చిన అప్పులు తీర్చలేక

# బతుకు చీకటి

హైదరాబాద్ ముట్టడి చేస్తామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో 20% పైగా సర్పంచులు బిల్లులు రాక, చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు.ఈ వినతిపత్రం అందించిన వారిలో జిల్లా తాజమాజీ సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షులు ముజీగే ప్రవీణ్,తాలూకా సర్పంచులు పాల్గొన్నారు.

## 'మట్కా' ఆడుతున్న వ్యక్తి పై కేసు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో ని నవేగం బస్తిలో మంగళవారం మట్కా ఆడుతున్న వ్యక్తి షేక్ అంజిల్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు టాస్కోర్స్ సి.ఐ రాణా ప్రతాప్ తెలిపారు. అంజిల్ వద్ద నిషేధిత ఆన్లైన్ మట్కా కు సంబంధించిన చిట్టీలు లభించినట్లు తెలిపారు. అదేవిధంగా రు.2 వేలు అతని నుండి స్వాధీన పరుచుకొని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించినట్లు పేర్కొన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు, ఆన్లైన్ జూదం, పశువుల అక్రమ రవాణా, చౌక ధరల బియ్యం అక్రమ రవాణా, పేకాట నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని చేరుకున్నారు. వివరాలకు 87126 70505 నంబర్కు కాల్ సమాచారం అందిస్తే , వారి వివరాలు గోప్యంగా ఇస్తామని తెలిపారు.

## మృతుడు బొడ్డు కరుణాకర్ కుటుంబానికి అండగా ఉంటా

● **చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న**



**బచ్చన్నపేట ఆగస్టు 27( జనం సాక్షి):** బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన బొడ్డు కరుణాకర్ ఇటీవల ఆకస్మికంగా మరణించడంతో మృతుని కుటుంబాన్ని మంగళవారం చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న పరామర్శించి అండగా ఉంటామని ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి మనోధైర్యం నింపారు. అంతేకాకుండా వారి పిల్లల చదువు కోసం భవిష్యత్తులో సహాయం చేస్తామని భరోసా ఇచ్చారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఎలాంటి సహాయం కావాలన్నా అందుబాటులో ఉంది సహాయం చేస్తానని అన్నారు. మృతుని కుటుంబ సభ్యులు అన్ని విధాల ఆదుకుంటా నన్న మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత వెంకన్నకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. గ్రామ ప్రజలు ఉన్నారు

## ఉత్సాహంగా సాగుతున్న విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



**వరంగల్ ఈస్ట్, ఆగస్టు 27 (జనం సాక్షి)** వరంగల్ తూర్పు నియోజకవర్గం ఖమ్మం ప్రధాన రహదారి ఖిలా వరంగల్ పెట్రోల్ పంపు వద్ద శ్రీ శివశక్తి వినాయక మందిరం శ్రీ గణపతి శివలింగ నందీశ్వర సహిత పార్వతీదేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఉత్సాహంగా సాగుతున్నారు.మూడు రోజులుగా నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు మంగళవారం ఉదయం వివిధ రకాల పూజల అనంతరం 11 గంటలకు అత్యంత వైభవంగా గ్రామోత్సవం ప్రతిష్టమూర్తుల ఊరేగింపు జరిగింది. సాయంత్రం 6 గంటలకు సాయంత్రం పూజలు హోమాలు దాన్యాధివాసము ఫల పుష్పాది వాసములు మొదలైనవి నిర్వహించారు .ఈనెల 28న బుధవారం ఉదయం 8 గంటల 11 నిమిషాలకు గణపతి శివలింగ నందీశ్వర స్వామి మొదలైన విగ్రహ ప్రతిష్టాపన నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా ఖిలా వరంగల్ పెట్రోల్ బంక్ వై జంక్షన్ వద్ద గల ఓం జెండా ఆవరణలో 18 అడుగుల శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన జరుగుతుందని శివశక్తి వినాయక ఆలయ నిర్వహణ కమిటీ తెలిపింది. ఈ మహోన్నతమైన కార్యక్రమాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై దేవతామూర్తుల ఆశీర్వాదాలు పొందాలని సూచించారు.

## అగ్నిప్రమాద బాధితులకు ఆపన్న హస్తం : కాకులమర్రి లక్ష్మణ్ బాబు

**మంగపేట ఆగస్ట్ 27(జనంసాక్షి)**మండలంలోని కొత్త మల్లూరు గ్రామానికి చెందిన రెబ్బల రాములు,రమ ఇల్లు ఆదివారం మధ్యాహ్నం షాక్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోగా రాములు కుటుంబం అంతా కట్టుబట్టలతో మిగిలిపోయారనే విషయాన్ని బారాస జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మినరసింహారావు (లక్ష్మణ్ బాబు) భారాస కార్యకర్తల ద్వారా సమాచారాన్ని తెలుసుకొని మంగళవారం బారాస మండలశాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పొరిక గోవింద నాయక్, జిల్లా నాయకులు తాటి కృష్ణ ,రైతు సహకార సంఘం చైర్మన్ తోట రమేష్ లను పంపి రెబ్బల రాములు కుటుంబ సభ్యులకు సుమారు ఇరవై మూడు వేల రూపాయల విలువగల ఇంటికి ఉపయోగపడే రేకులు, ఐరన్ పైపులు,సిమెంట్ పోల్స్ లను అందజేసి లక్ష్మణ్ బాబు తన మానవత్వాన్ని చాటు కున్నారు.ఈ కార్యక్రమంలో మండల భారాస నాయకులు చిలకమర్రి రాజేందర్,గాదె శ్రీనివాసచారి,రైతు సహకార సంఘం డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు,మహిళ నాయకురాలు కొమరం ధనలక్ష్మి, బారాస నాయకులు భాస్కర్, నర్సింహాలు, గుండారపు రమేష్,అల్లే



జనార్దన్,కొత్త మల్లూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు మునిగల సాంబులు, గుండారపు రవి, బట్ట నరసింహారావు ,బట్టు ఆంజనేయులు ,ధర్మ రాజుల రమేష్,పెనుగుర్తి సరిత, మాటూరు రాధాకృష్ణ, కృష్ణవేణి,బట్ట నరసింహులు, పొన్నగంటి లక్ష్మణ్,సావిత్రి, మండలసోషల్ మీడియా ఇంచార్జ గుడివాడ శ్రీహరి, కొత్తమల్లూర్ గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ మునిగాల నరేష్ తదితరులు పాలుగోన్నారు.

## కిరాయి ఉన్న ఇంట్లోనే దొంగతనం గుట్టురట్టు చేసిన పోలీసులు



**భైంసా ఆగస్టు 27 జనం సాక్షి** నిర్మల్ జిల్లా, ముధోల్: నియోజకవర్గం కేంద్ర మైనముధోల్ గల సాయి మాధవ్ నగర్ లో గత మూడు రోజుల క్రితం జరిగిన దొంగతనం కేసును ముధోల్ ఎస్ సాయి కిరణ్ చాకచక్యంతో ఛేదించారు. పూర్తి వివరాల్లోకెళ్తే ముధోల్ లోని సాయి మాధవ్ నగర్ లో నివసిస్తున్న వెంకటేష్ ఇంటికి తాళం వేసి ఈనెల 23వ తేదీన పెళ్లి కి కుటుంబ సమేతంగా హైదరాబాద్ వెళ్లారు. మరుసటి రోజు ఇంటికి వచ్చి చూడగా ఇంటికి వేరే తాళం వేసి ఉంది దీంతో అనుమానం రావడంతో ఇంట్లో కి వెళ్లి చూడగా బీరువాలో ఉన్న 7.5 బంగారు ఆభరణాలను దొంగలు ఎత్తుకెళ్లిన విషయం బయట పడింది.దీంతో బాధితులు ముధోల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.అయితే సంఘటన స్థలాన్ని బైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ పరిశీలించి కేసు ను వెంటనే చేదించాలని ఎస్ఐ ను ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ ఆదేశాల తో ఎస్సై సాయి కిరణ్ కేసు అన్ని కోణాల్లో దర్యాప్తు జరిపారు.ఈ కేసు ను 48 గంటల్లో ఛేదించారు.కేసు కు సంబంధించిన వివరాలను మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ వెల్లడించారు. చోరి కి గురి అయిన 7.5 తులాల బంగారం, సెల్ ఫోన్ ను నిందితుల నుంచి రికవరీ చేసినట్లు అడిషనల్ ఎస్పీ చెప్పారు. అదే ఇంట్లో అద్దెకుంటున్నావారే ఈ దొంగతనం కు పాల్పడినట్లు నిర్ధారణ అయిందన్నారు. అయితే నిందితులపై పూర్తి విచారణ తర్వాత నిందుతుల వివరాలు ప్రకటిస్తామన్నారు నిందితులకు ఇంకేమైనా కేసులో ప్రమేయం ఉందని కోణంలో ప్రత్యేక విచారణ జరుపుతున్నట్లు పేర్కొన్నారు. చోరి జరిగిన తర్వాత ఫిర్యాదు చేసేటప్పుడు వాస్తవ విషయలను మాత్రమే పిర్యాదు. పొందుపర్చాలని బాధితులు కి సున్నితంగా మందలించి చెప్పారు.ఈ కేసును ఛేదించిన ఎస్సై సాయికిరణ్, డబ్ల్యూ పిసి రాజమణి ని ఈ సందర్భంగా అభినందించారు. వీరికి రివార్డ్ ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. ఇంటి యాజమానులు గదులు అద్దెకు ఇచ్చేటప్పుడు వ్యక్తుల వివరాలను తెలుసుకోవాలని సూచించారు ఈ సమావేశంలో ఎస్ఐ సాయికిరణ్,ఎఎస్ఐ గంగారాం, హెడ్ కానిస్టేబుల్, రాజారాం, కానిస్టేబుల్ నరేందర్ చారి, గణేష్, పాల్గొన్నారు.

## హైడ్రాను జిల్లా వ్యాప్తంగా అమలు చేయాలి

### ఎన్.హెచ్.ఆర్.సి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీపతి రాములు గౌడ్



**నస్పూర్, ఆగస్టు 27, (జనం సాక్షి)** :గ్రేటర్ హైద రా బాద్ పరిధిలో చేప ట్టిన హైడ్రా కార్య క మాన్ని మంచి ర్యాల జిల్లా వ్యాప్త ంగా అమలు చేయాలని జాతీయ మానవ హక్కు ల కమిటీ (ఎన్.హెచ్.ఆర్.సి)జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీపతి రాములు గౌడ్ అన్నారు.మంగళవారం ఎన్. హెచ్.ఆర్.సి ఆధ్వర్యంలో మంచి ర్యాల కలెక్టరేట్ ఏవో రాజేశ్వరరావుకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎన్.హెచ్.ఆర్.సి జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములను భూకబ్జాదారులు పెద్ద ఎత్తున ఆక్రమిం చారని,చెరువులు,కుంటలు ఆక్రమణలకు గురయ్యాయని తెలిపారు.జిల్లాలో హైడ్రాను ఏర్పా టుచేసి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని,సంబంధిత అధి కారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.హెచ్.ఆర్.సి జిల్లా అధ్యక్షుడు ఆవుల రాజేష్ యాదవ్, క్యాతమ్ రాజేష్,ఉప్పులేటి రవి,తలారి సమ్మయ్య,కుమ్మరి సతీష్, గురు నాథం నరేందర్ గౌడ్,ఆవుల శ్రీధర్,దాసరి నరేందర్,కలవేణి స్వామి తదితరులు పాల్గొ న్నారు.

## గుర్తింపుపత్రం లేని సంఘాన్ని తొలగించాలి

### సింగరేణి ఎన్నికలు మళ్లీ నిర్వహించాలి టీబీజీకేఎస్ అధ్యక్షుడు రాజిరెడ్డి




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**గుర్తింపు పత్రం లేని సంఘాన్ని తొలగించాలని సింగరేణి ఎన్నికలు మళ్లీ నిర్వహించాలని టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లోమంగళవారం ఏర్పాటు చేసిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి ఎన్నికలు జరిగి సుమారు 7 నెలలు కావస్తుందని, ఇప్పటివరకు గుర్తింపు పత్రం ఇవ్వడం లేదని ఏఐటీయూసీ నాయకులు చెప్పడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. యాజమాన్యం గుర్తింపు పత్రం ఇస్తామని చెబుతున్నప్పటికీ ఆ పత్రాన్ని తీసుకోవడంలో జాప్యం చేస్తూ కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. కోడ్ ఆఫ్ డిస్ప్లిన్ ప్రకారం ఎన్నికలు జరిగిన 45 రోజుల్లోనే గుర్తింపు పత్రం ఇవ్వాల్సి ఉండగా, ఇంతవరకు గుర్తింపు పత్రం తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని అన్నారు. గుర్తింపుపత్రం తీసుకోకుండా ప్రోటోకాల్ సమావేశాలకు మాత్రం హాజరవుతున్నారని అన్నారు. వారి స్వార్థపూరిత నాయకత్వానికి స్వస్తి పలకాలని కార్మికులు ఆశిస్తున్నారని తెలిపారు. ఏఐటియుసి, ఐఎన్టియుసి సంఘాల తీరును నిరసిస్తూ కార్మికులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. ఎన్నికలు జరిగి ఏడు నెలలు అవుతున్న కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలేదని చెప్పారు. ఇప్పటికైనా సింగరేణి ఎన్నికలను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని వారు చెప్పారు. ఎన్నికలు జరిగే వరకు గతంలో గుర్తింపు పొందిన టీబీజీకేఎస్ తోనే యాజమాన్యం సంప్రదింపులు జరుపాలని ఆయన కోరారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిబిజికేఎస్ గెలుపుకు బీఆర్ఎస్ కృషి చేస్తుందన్నారు. టిబిజికేఎస్ కు పూర్తిగా సపోర్టుగా ఉండి బీఆర్ఎస్ ముందుకు సాగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కొమురయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంమూర్తి, నాయకులు సురేందర్ రెడ్డి, మాదాసి రామ్మూర్తి, నూనె కొమురయ్య, బడికట్ల సంపత్, బి మంగీలాల్, సదానందం, టీబిజికేఎస్ కార్మికులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అధైర్య పడొద్దు అండగా ఉంటా

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



**వరంగల్ ఈస్ట్, ఆగస్టు 27 (జనం సాక్షి)** మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వరంగల్ తూర్పు నియో జకవర్గం లోని శివనగర్ లో సెకండ్ హ్యాండ్ కర్ర వస్తువులతో పాటు బార్ధాన్ అగ్ని ప్రమాదానిక గురికాగా ఆ విష యం తెలుసుకొని అక్కడ వెళ్లి బాధి తు లను పరామర్శించి అగ్ని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని బాధితులు ఎవరు ఆధైర్యపడవద్దని ఎల్లవేళలా కొండా దంపతులు అండగా ఉంటారని తెలిపారు.బాధితులకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందేలా మంత్రివర్యులు కొండా సురేఖ తాను ప్రత్యేక చొరవ తీసుకుంటామని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు హామీ ఇచ్చారు. అగ్ని ప్రమాదానికి ఆహుతైన సెకండ్ హ్యాండ్ కర్ర వస్తు లేజమానికి సుమారు3 నుంచి 4లక్షల నష్టం జరిగిందని అదేవిధంగా బార్ధాన్ యజమానికి 15 నుంచి 20 లక్షల నష్టం జరిగినట్లు బాధితులు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి దృష్టికి తీసుకెళ్లారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన పోగుల సారంగపాణి



**స్టేషన్ ఘన్పూర్ , ఆగస్టు 26 , ( జనం సాక్షి ) :** మండలంలో చాగల్ గ్రామంలో గాండ్ల యా దగిరి తల్లి గాండ్ల సోమమ్మ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, మాజీ స్టేషన్ ఘనపూర్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు, జనగాం జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పోగుల సారంగపాణి గ్రామానికి వెళ్లి సోమమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపూరి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఐలాపాక శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాబు శ్రీకాంత్, పార్టీ శ్రేణులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కీస్ హై స్కూల్ లో వరంగల్ షీ టిమ్ అవగాహనా సదస్సు



**వరంగల్ ఈస్ట్, ఆగస్టు 27 (జనం సాక్షి)** నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ ఇన్స్పెక్టర్ సుజాత అన్నారు. కీస్ హై స్కూల్, రామన్నపేట లో దాదాపు 150 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్ మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు మరియు సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి పిర్యాదు చేయాలి. అన్నోన్ నెంబర్స్ నుండి మహిళలకు ఎవరి నుండైన ఇబ్బందులుకు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని,మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సి. పి. వాట్సాప్ నంబర్ 871268 5257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్. ఐ. వాట్సాప్ నెంబర్ 8712685270 కి పిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ . విద్యాసాగర్, . వసంత లక్ష్మి, అనిస్, స్వాతి,. భవ్యనా గు మరియు షీ టీమ్ నుండి హెడ్ కానిస్టేబుల్ బి. సూర్యనారాయణ ,కానిస్టేబుల్ కే. వంశీకృష్ణ ఉమెన్ కానిస్టేబుల్ సువార్త తదితరులు హాజరైనారు.

# షరతులు లేని రుణమాఫీ అమలు చేయాలి



**చెన్నూర్, ఆగస్టు, 27 (జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్నటువంటి రైతు రుణ మాఫీ పథకం చాలా మంది రైతులకు ఇప్పటి వరకు అందలేదు వృద్ధాప్యంలో ఉన్న రైతులు ఎంతోమంది కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధన కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలు భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరిని రెండు లక్షల రూపాయలు రుణం తీసుకోవాలని తక్కువ ఉన్నవారు రెండు లక్షల వరకు ఎక్కువ చేయించుకోవాలని బాహాటంగా పిలుపునిచ్చారని దానితో చాలా మంది రైతులు తమకు రెండు లక్షల రుణమాఫీ వస్తుందని ఆశతో ఉన్నారు కానీ ఇప్పటివరకు కనీస 20% రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ అందకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసినట్టు నిరూపించబడుతుందని అన్నారు. రెండు లక్షలకు పైబడి రుణమున్న రైతుల రుణమాఫీ జాబితా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో రైతులందరూ మానసిక శోభకు గురవుతున్నారని అన్నారు. రెండు లక్షల కన్నా ఎక్కువ ఉన్న రైతులు ఎక్కువ ఉన్న రుణము చెల్లించాలి అంటే అప్పులు సప్పులు తీసుకువచ్చి సైతం చెల్లిస్తున్నారని ఇది ఒక రకంగా రైతులను వంచించడమే అని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ రెండు లక్షల కంటే ఎక్కువ ఉన్న రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసినచో వారు ఎక్కడికో వెళ్లి అప్పులు తీసుకురావాల్సిన అవసరం లేదని అసలే పెట్టుబడులు పెట్టి పంటలు పండిస్తున్న సమయంలో రెండు లక్షలకు పైనున్న రుణం ఎక్కడికి వెళ్లి తీసుకొచ్చేదని లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా రైతు రుణమాఫీ కొరకు ప్రభుత్వం సరైన మార్గదర్శకాలు విడుదల చేసి రైతులను ఆందోళన పరచకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ భ చేయాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించి రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర గౌడ్, చెన్నూరు పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి కర్రేపల్లి వెంకట నరసయ్య తుమ్మ శ్రీపాల్ చెన్నూర్ రూరల్ అధ్యక్షుడు మూడుల శంకర్ కోటపల్లి మండలాధ్యక్షుడు మంత్రి రామయ్య భీమారం మండల అధ్యక్షుడు బొర్లకొండ శంకర్ చెన్నూరు పట్టణ మున్సిపాలిటీ కౌన్సిలర్ బిజెపి నాయకులు కమల శ్రీనివాస్ జిల్లా మోర్చా ఎస్సి ఉపాధ్యక్షుడు తలారి రాజు ఆయా మండలాల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడిగా గుగులోత్ మధు నాయక్



**స్టేషన్ ఘన్పూర్,ఆగస్టు 27, (జనం సాక్షి ) :**తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ సేన జనగామ జిల్లా ఉపాధ్యక్షుడిగా చిల్పూర్ మండలంలోని ఫతేపూర్ గ్రామానికి చెందిన గుగులోత్ మధు నాయక్ ను నియమించడంజరిగిందని సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అంగోతు రాంబాబు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా గూగులోత్ మధునాయక్ కు సేవాలా ల్ సేన జనగామ జిల్లా ఉపాధ్యక్షుడి గా నియామక పత్రం అందజేశారు. నూతనంగా ఎన్నిక కాబడిన జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ మధునాయక్ మాట్లాడుతూ సమానవత్వం, సమన్యాయం, స్వయంపాలన అనే నినాదంతో గిరిజనులకు భారత రాజ్యాంగ హక్కులు, లంబాడి బంజారా సాంప్రదాయ సాంస్కృతి పరిరక్షణ గేయంగా కృషి చేస్తానన్నారు. మహనీయుల ఆశయ సాధనే లక్ష్యంగా తేదీ 2015 సెప్టెంబర్ 09 న జగద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారా జ్ దివ్య ఆశీస్సులతో ఏర్పడ్డ సేవాలాల్ సేన సిద్ధాంతా ల కట్టుబడి జాతి అభ్యున్నతి కోసం పని చేస్తాననిఅన్నారు.తనకి అవకా శం కల్పించిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అంగోతు రాంబాబు నాయక్ కు, రాష్ట్ర, జిల్లా, మండల నాయ కులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

**నల్లబెల్లి ఆగస్ట్ 27 (జనం సాక్షి):** సీజన్ వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారి రవీందర్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నందిగామ, కొండాపూర్ గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రక్త పరీక్షలు చేసి రోగులకు మందులు పంపిణీ చేశారు. డెంగ్యూ, మలేరియా వ్యాధులు ఎలా వస్తాయో ప్రజలకు వివరించారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మన చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు శుభ్రమైన ఆహారం, కాచి చల్లార్చి వడగట్టిన నీటిని మాత్రమే త్రాగాలని ప్రజలకు సూచించారు. జ్వరం వచ్చినట్లయితే అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించి సరైన చికిత్స చేయించుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జైపాల్ రెడ్డి, మహంతా, శృతి వైద్య సిబ్బంది కిషన్, సాంబమూర్తి, కోమల, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# పశు సంపదను కాపాడాలి

## పశువైద్యాధికారి డాక్టర్ అభిషేక్



**రేగొండ,ఆగస్టు 27 (జనం సాక్షి)**పశువుల కు వచ్చిన లూపియా గాలికుంటు వ్యాధిని నివారించాలని పశువైద్యాధికారి డాక్టర్ అభిషేక్ అన్నారు.మండలంలోని రంగయ్యపల్లి గ్రామంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం బి.సి.ఐ ప్రాజెక్టు లో భాగంగా గ్రామంలో అమలుపరుస్తున్నటువంటి రైతులు వారి పశువుల సంపద బాగుండాలని ఉద్దేశంతో గ్రామ క్షేత్ర సిబ్బంది లాంసాని రమాదేవి ఆధ్వర్యంలో పశువులకు, జంతువులకు వచ్చే వ్యాధి లుంబియా,గాలికుంట వ్యాధిని నివారించడం కొరకై ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.కార్యక్రమంలో డాక్టర్ అభిషేక్ పాల్గొని ఈ పశు ఆరోగ్య శిబిరంలో సుమారు 430 జంతువులను గొర్రెలు మేకలు ఆవులు గేదెలు పశువులకు టీకాలు అందించినట్లు క్షేత్ర సిబ్బంది రమాదేవి అన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం రైతు జీవితమనుగడ బాగుండాలంటే వ్యవసాయ కుటుంబ ఆధారపడినటువంటి కుటుంబాలలో పశుసంపదను అభివృద్ధి పరచుకోవాలన్నారు. పశువులకు వచ్చేటువంటి వ్యాధిని ముందస్తు గ్రహించి తీసుకోవలసిన తగు చర్యలను సూచించారు.ఈ వ్యాధి నివారించడం కొరకై ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం, పశుసంవర్ధక శాఖ సహకారంతో గ్రామాలలో ఈ ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఈ అవకాశం రైతులందరూ సద్వినియోపరుచుకొని పశుసంపదను కాపాడాలని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ రైతు వంగ భగవాన్,రైతులు శ్రీనివాస్,సదానందం,అశోక్వెటర్నరీ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర



**రేగొండ(గణపురం)ఆగస్టు27(జనం సాక్షి)**మండలంలోని బుద్దారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా గ్రామంలోని పర్వత వర్ధిని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రూ.5 లక్షలతో నూతనంగా నిర్మించిన రజక కమ్యూనిటీ భవనమును ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం రూ.14.1 లక్షలతో నూతనంగా నిర్మించనున్న యాదవ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, రూ.25 లక్షలతో నూతన నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించనున్న ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చివరగా, రూ.970 లక్షలతో బుద్దారం గ్రామం నుండి రామన్నగూడెం తండా వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణం మరియు రూ.297 లక్షలతో రోడ్డు వద్ద కల్వర్టుల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలనలో అన్ని గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అందుకు కట్టుబడి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. సదరు గుత్తేదారు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

## ఘనంగా స్వామివారికి అష్టదళ పాదపద్మారాధన సేవ హాజరైన ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 27 , (జనం సాక్షి ) :**చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీశ్రీ శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానము లో ఆలయ మాజీ చైర్మన్, దేవస్థాన శాశ్వతదాత పొట్లపల్లి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో మంగళవారము రోజున శ్రావణమా సము శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని దేవాలయంలో విశ్వక్సేన పూజ ,పంచామృత వివిధ ఫల పుష్పాదుల తో అభిషేక సేవ,శ్రీకృష్ణావతార అలంకరణ సేవ,ఆరగిం పు ప్రబోధిక నక్షత్ర హారతి, అష్టదళ పాదపద్మారాధన సేవ, సాయంకాలం శ్రీకృష్ణ ఉయ్యాల సేవ కార్యక్రమా లను అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి వివిధ గ్రామాల నుండి, పట్టణాల నుండి భక్తు లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.స్వామి వారిని దర్శిం చుకొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. శ్రీ స్వామివారి ప్రత్యేక పూజల అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వ హించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ ఈవో ఎస్ మోహన్ బాబు, జూనియర్ అసిస్టెంట్ కె మోహన్,ఆలయ మాజీ చైర్మన్, శాశ్వతదాత పొట్లపల్లి శ్రీధర్ రావు -కిరణ్మయి, ప్రధాన అర్చకులు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రిశ్రీరంగాచార్యులు, కృష్ణమాచా ర్యులు,ఆలయ సిబ్బంది వీరన్న,విశాల్,కృష్ణ, మహేష్, వివిధ గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణుని ఊరేగింపులు



**పెద్దవంగర ఆగష్టు 27(జనం సాక్షి )**త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వ ర్యంలో మంగళవారం మండల కేంద్రంలో గోకులాష్టమి సందర్భ ంగా శ్రీ కృష్ణ భగవానుడు ఊరే గి ంపు దిగ్విజయంగా జరిగింది. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక " తొర్రూరు ఉత్సవ కమిటీ" ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజున సోమవారం మండల కేంద్రం జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద శ్రీకృష్ణుడిని కొలువు తీర్చి జ్ఞాన రీత్యా నిత్య పూజలు చేశారు . రెండవ రోజు ఆగస్టు 27 న గోకులాష్టమి రోజున ఉదయం పూజా కార్యక్రమాల తర్వాత మధ్యాహ్నం గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్య లో విచ్చేసి దైవ దర్శనం చేసుకునీ ఊరు ఎరిగింపు లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక తొర్రూరు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు బొమ్మరబోయిన సుధాకర్, కైతోజ్ గణేష్,ఉడుత సంపత్,జమ్ముల యాకయ్య,తమ్మి అశోక్, దారం మధు, సై దులు రాజు, శ్రీనివాస్, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే ప్రభుత్వ జూనియర్ కళాశాల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



**భూపాలపల్లి , ఆగస్టు 27 ( జనం సాక్షి)**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభు త్వ జూనియర్ కళా శా లలో ఉన్నటువంటి సమ స్యలు పరిష్కరిం చాలని ఎస్ ఎఫ్ ఐ ఉపాధ్యక్షుడు గోమాస నరేష్ అన్నారు .మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల కమి టీ ఆధ్వర్యంలో కాలేజ్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారుఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్కళాశాలలో మౌలిక సౌకర్యాలు ఫ్యాన్స్ వాష్ రూమ్స్ కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, తక్షణమే ఈ సమస్యల ను ఇంటర్మీడియట్ విద్యాధికారి కలెక్టర్ లు తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ కాలేజ్ కమిటీఅధ్యక్ష కార్యదర్శులు సభ్యులు విద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అవుతుంది

## నోడల్ అధికారి మనోహర్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ( జనం సాక్షి)**బ్యాంకు నుండి వ్యవసాయ రుణాలు తీసుకున్న అర్హులైన ప్రతి ఒక్క రికి రుణమాఫీ కార్యక్రమం జరుగు తుం దని కాగజ్ నగర్ డివిజన్ నో డల్ వ్యవ సాయ అధికారి జె.మనోహర్ అన్నారు. మంగళవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగం మండల కేంద్రంలో రైతులకు రుణమాఫీ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ప్రభుత్వం రు.2 లక్షల రుణమాఫీ వరకు ప్రతి ఒక్క రైతుకు అందుతుందని తెలిపారు. వివిధ సాంకేతిక కారణా లవల్ల కొంతమంది రైతులకు రుణమాఫీ జరగలేదని తెలిపారు. గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యటించి రుణమాఫీ కానీ రైతుల నుంచి వివరాలు సేకరిస్తారని తెలిపారు. రైతులు అధైర్య పడద్దని అన్నారు. ప్రభుత్వ వ్యవసాయ శాఖ కమిషనర్ రు. 2 లక్షల రుణమాఫీ ఇంకా పూర్తి వివరాలు తెలుపుతారని అన్నారు. రు.2 లక్షల రుణాలు పైన ఉన్నవారు మిగతా మొత్తాలను చెల్లించి లోన్ స్టేట్మెంట్ తో పాటు ఇతర వివరాలను దరఖాస్తు పాటు వ్యవసాయ శాఖ అధికారులకు సమర్పించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బక్కయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆనందరావు, రోహిణి, సుస్మి త, లావణ్య, వంశీ, దీపక్, మండలంలోని ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నాటు సారా స్వాధీనం కేసు నమోదు



**రాయపర్తి,ఆగస్టు 27(జనంసాక్షి):**ఎక్సైజ్ సి ఐ స్వ రూప ఆధ్వర్యంలో మంగళవారం రూట్ వాచ్ నిర్వ హిస్తుండగా రాయపర్తి పొలిమేరలో అనుమా నాస్ప దంగా స్ప్లెండర్ బైక్ పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులను ఆపి తనిఖీ చేయగా వారి వద్ద 10 లీటర్ల నాటు సారా స్వాధీన పరుచుకొని వారిపై కేసు నమోదు చేశారు. వ్యక్తులను గుగులో తు మోతిలాల్ తండ్రి పేరు జోగ్య గూగులోతూ నీల భర్త పేరు రవి గా నిర్ధారించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సరిత,హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్కా,కానిస్టేబుల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు,మహిళలను వేదిస్తే కఠిన చర్యలు తప్పవు

## శ్రీరాంపూర్ ఎస్సై ఎం.సంతోష్,షీ టీం ఎస్ఐ హైమ



**నస్పూర్, ఆగస్టు 27, (జనం సాక్షి):** విద్యార్థులు, మహిళ లను ఎవరైనా లైంగికంగా వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీరాంపూర్ ఎస్సై ఎం.సంతోష్, షీ టీం ఎస్ఐ హైమ హెచ్చరించారు.మంగళవారం శ్రీరాంపూర్ ఏరియాలోని విశ్వశాంతి హై స్కూల్లో అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏఐఎస్బి) జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు,సిబ్బందికి మహిళలు,పిల్లలపై జరు గుతున్న లైంగిక నేరాలు,తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరాంపూర్ ఎస్సై ఎం.సంతోష్,షీ టీమ్ ఎస్ఐ హైమ హాజరై మాట్లాడారు. మహిళలు,విద్యార్థులు రక్షణ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళల రక్షణ,భద్రత కొరకు షీ టీమ్స్,భరోసా సెంటర్ లు పనిచేస్తున్నాయని తెలిపారు.ర్యాగింగ్,ఈవ్ టీజింగ్, ఫోక్సో, గుడ్ టచ్, బ్యాడ్ టచ్,డ్రగ్స్,బాల్యవివాహాలు,వరకట్నం చటా ్టలపై అవగాహన కల్పించారు.విద్యార్థులకు ఏదైనా సమస్య ఉంటే డయ ల్ 100 కి కాల్ చేయాలని,లేదా స్థానిక పోలీస్ అధికారులకు తెలియజేయాలన్నారు.మహిళలు,బాలికలను వేధిస్తే రామగుండం షీ టీం నెంబర్ 6303923700 నెంబర్ కి కాల్ చేయాలని,లేదా డ యల్ 100 కు సమాచారం అందించాలని తెలిపారు.మహిళల గురి ంచి ప్రత్యేక రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలియజేశారు.ఈ కార్య క్రమంలో షీ టీం సిబ్బంది, భరోసా సెంటర్ సిబ్బంది,ఏఐఎస్బి జిల్లా నాయకుడు అనిల్ కుమార్,హెడ్మాస్టర్ జహీదా బేగం,కరస్పాండెంట్ రమేష్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ పై వెళితున్న రక్షణ అధికారికి సన్మానం



**కాసిపేట అగస్టు 27 (జనం సాక్షి**కాసిపేట గని లో 12 సంవత్సరాలు సుదీర్ఘ కాలం పని చేసి రామగుండం ఆండ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ (%ూూా%) కి బదిలీ పై వెళుతున్న రక్షణ అధికారికి ఉద్యోగులు,అధికారులు ఘనంగా సన్మానించారు. కాసిపేట1వ గనిపై సన్మాన కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ దాగం మల్లేష్ మాట్లాడుతూ 12 సంవత్సరాలు ఇక్కడ పని చేసి అందరి తో సఖ్యతగా ఉండి రక్షణ విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించారని బదిలీ అనేది అధికారులకు సర్వ సాదరమైనదే కానీ 12 ఏళ్ళు ఒకే దగ్గర ఉండి కార్మికుల మన్ననలు పొందడమనేది గొప్ప విషయం అన్నారు. గని మేనేజర్ భూశంకరయ్య మాట్లాడుతూ.రక్షణ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవడం ,ఉద్యోగులను ఎప్పటికప్పుడు చైతన్య పరచడం లో సునీల్ గారి ప్రయత్నం బాగుందని అన్నారు. బదిలీ పై వెళుతున్న రక్షణ అధికారి సునీల్ కుమార్ మాట్లాడుతూ నేను వారణాసి లోని కాశీ పట్టణం నుండి కాసిపేట కు వచ్చిన సందర్భంగా నా తల్లిదండ్రులు కాశీ నుండి కాశీకి వెళుతున్నారని సంతోష పడ్డారని అన్నారు.కాసిపేట గనిలో అందరూ సోదర భావం లో కలసి పని చేశామని,అందరి సహకారం తో ,మీ ఆశీర్వాదంతో ముందుకు వెళ్లానని,పై అధికారుల ఆదేశాల ప్రకారం పని చేశానని అన్నారు.మీ అందరి ప్రోత్సహం వల్లనే రక్షణ అధికారిగా సక్సెస్ అయ్యానని అన్నారు.కాసిపేట ఉద్యోగుల పనితీరు ప్రత్యేకంగా ఉంటుందని ఇక్కడి నుండి వెళ్లడం అంటే నా గ్రామాన్ని విడిచిపెట్టి వెళుతుందని భావోద్వేగానికి గురైనారు.మీతో ఎలా ఉన్నానో అక్కడకూడా ఇలాగే ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ నిఖిల్, అండర్ మేనేజర్ దిలీప్, ఇంజనీర్ మధుకర్,ఖాన్,మీర్జా, పిట్ సెక్రెటరీ మీనుగు లక్ష్మీనారాయణ,నాయకులు ఓడ్నాల రాజన్న, బన్న లక్ష్మన్ దాస్ సన్మాన పత్రాలను, మెమోంటోలను అందచేశారు. నాయకులు రాజేందర్,సురేష్,మహేష్,రవి,నాగేశ్వరరావు,రాజ్కుమార్,శివ,రాజేశ ం,నాయకులు థామస్, తిరుపతి,శ్రీధర్నాయకులు కృష్ణ, దూట శ్రీనివాస్,రవి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పై జాగ్రత్త అవసరం



**బోథ్ ఆగస్ట్ 27( జనంసాక్షి)** సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువ తః పూర్తిగా అవగా హన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసు కోవాలని బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ అన్నారు.మంగళవారం బోథ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్,మాదక ద్రవ్యాల పై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు,ఫోన్లలో ఓటీపీ, ఓల్ఎక్స్, పేటీఎం, ఫోన్ పే గూగుల్ పే, కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్లను సాంప్రదించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 టోల్ఫ్రీ నంబర్ కు డయల్ చేయాలన్నారు.అలాగే నేటి సమాజం లో యువత మధకధవ్యాలకు బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఎక్కువ మొత్తం లో యువత గంజాయి,కొకైన్,డ్రగ్స్ తదితర వాటికి బానిసలు అవుతున్నారని వాటిని అరికట్టడంమే మా లక్ష్యం అని అన్నారు. యువత చెడు వ్యసనాలకు పోకుండా ఉన్నత చదువులు అభ్యసించి మరో తరానికి బాసట గా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఐ ప్రవీణ్, పోలీస్ సిబ్బంది,కళాశాల లెక్చరర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులు పరిశీలన



**బోథ్ ఆగస్ట్ 27(జన ంసాక్షి)**బోథ్ మండ లం లోని ధన్నూర్, కుచులపూర్, బిర్లగొంది గ్రామాల్లో చేపడుతున్న పారిశు ధ్య పనులను మం గళవారం బోథ్ ఎంపిడిఓ జీవన్ రెడ్డి పరిశీలిం చారు.ప్రతి వార్డు లో మురికి కాలువలను పరిశీలించారు కాలువలలో ఎప్పటికపుడు చెత్త చెదారం తొలగించాలని పారిశుధ్య కార్మికులకు సూచించారు ,వర్షా కాలం కావడం తో కాలువల్లని శుభ్రం చేయాలని లేదంటే వరద నీరు పొంగిపొర్లే అవకాశం ఉన్నందున ఎప్పటికపుడు శుభ్రం చేయాలని,తీసిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించి బ్లీచింగ్ పౌడర్ గ్రామస్థులకు ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలి దోమల బారిన పడకుండా ఉండాలని సూచించారు. పంచాయితీ కార్యదర్శిలు,పారిశుధ్య కారి ్మకులు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ఫీవర్ సర్వే

**మంగపేట ఆగస్ట్ 27(జనంసాక్షి)**మండలంలోని మామిడిగూ డెం,నరసింహసాగర్, వాడగూడెం గ్రామాలలో చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి యమున ఆధ్వం ్యంలో ఇంటింటా ఫీవర్ సర్వే, డ్రై డే వంటి కార్యక్రమాలు నిర్వ హించి గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు కార్యక్రమంలో ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.